ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial—72127.
Office—Three Lines—72126
Reg. H. 309.
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం * *

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
బ్యాలెన్స్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి 3-00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 వెలలకు „ 2-00
కంపెనీ టెండర్లు, కోర్టుపాటీషనులు, „ 4-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు (సర్ చార్జీ అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

112049

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక పబ్లిషర్	పోస్టు ద్వారా	విదేశం ద్వారా
ఒక వెలకు	3-75	4-35	4-90
మూడు వెలలకు	11-00	13-00	14-50
అర్ధ సంవత్సరానికి	21-50	26-50	28-50
సంవత్సరానికి	42-00	50-00	56-00

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్, (ఆం.ప్ర.)

సంపుటి: 9 సంచిక 11 * సికిందరాబాద్ 12—10—1968 శనివారం * 6 పేజీలు: 12 పైసలు

కేంద్ర సిబ్బంది నాయకుల నిరాహారదీక్ష ప్రారంభం

సమైక్యతతో కోర్కెలు సాధించుకోవాలని ఉద్యోగులకు ఎస్. ఎమ్. జోషీ ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబర్ 11 (పి. టి. ఐ.)

సిబ్బంది కోర్కెల సాధనకై కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘాల నలుగురు ప్రముఖనాయకులు నేడు ఇక్కడ నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు.

కేంద్ర సిబ్బంది సంయుక్త కార్యాచరణ సమితి నిన్న సమావేశమై గైకొన్న నిర్ణయమనుసరించి కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. మదుసూదన్, దక్షిణ సిబ్బంది సమాఖ్య సంయుక్త కార్యదర్శి శ్రీ కె. జి. శ్రీవాస్తవ, సిబ్బంది సమాఖ్య సభ్యుడు శ్రీ జి. పి. గుప్తా, రైల్వేమెన్స్ ఫెడరేషన్ కోశాధ్యక్షుడు శ్రీ జె. సి. చౌబే నిరాహారదీక్ష జరుపుతున్నారు.

ప్రభుత్వం తమ కోర్కెలకు సమ్మతించే వరకు ఆందోళన కొనసాగిస్తామని ఉద్యోగులు నినాదాలు చేసుకుంటూ, న్యూఢిల్లీలోని ఉన్న లోక్‌నాయక్ సమీపంలో వారు నిరాహారదీక్ష ప్రారంభించారు. నిరాహార దీక్ష ప్రారంభించిన వారిని ఉద్యోగులు అనేకసంఖ్యాకంగా పూలమాలలతో ముంచెత్తారు.

సంయుక్త కార్యాచరణ సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎమ్. జోషీ ప్రసంగిస్తూ ఈనెల 18న పనికి హాజరైతూనే ఒక రోజు సాంకేతికంగా నిరాహార దీక్ష జరపవలసి దిగా దేశమంతటా ఉన్న కేంద్రోద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగుల కోర్కెలు న్యాయమైనవనీ, సమంజసమైనవనీ, ప్రభుత్వమే పక్కు పర్యాయాలు తన హామీలను ఉల్లంఘించి ఉద్యోగులు సమ్మెను తలపెట్టటం తప్పనీ, సమైక్యంగా ఉన్న ఉద్యోగులు తమ కోర్కెలు సాధించుకోగలరని ఆయన అన్నారు. ఉద్యోగుల సంఘాల నాయకులు శ్రీయుతులు ఎస్. ఎమ్. జెథ్వాని, పీటర్ అల్వారిస్, ప్రియగుప్త, పి. జ్ఞానయ్య కూడా అక్కడ ఉన్నారు.

యు. ఎన్. ఐ ఇలా తెలుపుతున్నది.

ఉద్యోగులపై కక్ష సాధించుకోవడానికి, వారిని అణచి వేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తూండడం వల్లనే ఉద్యోగుల నాయకులు నేడు నిరాహారదీక్ష ప్రారంభించ వలసి వచ్చిందని, ప్రభుత్వం ఈ పద్ధతికి స్వస్తి చెప్పాలని ఢిల్లీలోని వివిధ ప్రతిపక్ష పార్టీల నాయకులు నేడు కోరారు.

సెప్టెంబర్ 19వ తేదీ సమ్మె తరువాత పర్యవసించిన పరిస్థితులను ఈ నాయకులు చర్చించారు. తరువాత వారు నలుగురు కేంద్ర ప్రభుత్వోద్యోగుల నాయకులు నిరాహార దీక్షకు దిగుతున్న కృష్ణ మేనన్ వద్దకు ఊరేగింపుగా వెళ్ళారు.

సమ్మెలో పాల్గొన్న కారణంగా తొలగించిన ఉద్యోగులకు తిరిగి ఉద్యోగాలివ్వడంపై నిర్ణయం గైకొనడంలో ప్రభుత్వ జాప్యంవల్ల అసంతృప్తిచెందిన సంయుక్త కార్యాచరణసమితి ప్రభుత్వ అన్నిశాఖలలోనూ తిరిగి "నియమాల మేర పనిచేయి" ఉద్యమం ప్రారంభించాలని నిర్ణయించింది.

సంయుక్త కార్యాచరణసమితి కార్యదర్శి శ్రీ పీటర్ అల్వారిస్ అనుబంధశాఖలన్నిటికి సర్క్యులర్లు పంపుతూ, ప్రభుత్వం కక్షసాధింపునకు వత్తిడి చేస్తేవరకూ నియమాలరీత్యా చేయవలసిన పనికంటే ఎక్కువగా పని చేయరాదనిఆదేశించారు.

హైదరాబాద్‌లో నేడు వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలముందు ఉద్యోగులు ప్రదర్శనలు జరిపారు. అక్టోబర్ నుండి నిరాహారదీక్షల పరంపర ప్రారంభమవుతుందని 15, 16 తేదీలలో లహరంగ సభలు జరుగుతాయని, 17వ తేదీన రాష్ట్రపతి వద్దకు ఊరేగింపుగా వెళ్ళాలని సంయుక్త కార్యాచరణసమితి ప్రతినిధి చెప్పారు.

ఆరుగురు ఉద్యోగులు ఒకటిగా పెక్కుఅట్ల నేడు మధ్యాహ్నంలోని వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలముందు నిరాహారదీక్ష ప్రారంభించారు.

కొత్తగూడెం కొలియరీలో పాములు

అహ్మదాబాద్, అక్టోబర్ 11 (యు.ఎన్.ఐ)

అహ్మదాబాద్ కొలియరీలలో నీటితోపాటు నిన్న కనిపించినవి మాత్రమేకాక కరిచివేసినవి కూడా పాములు కూడా వచ్చాయి.

ప్రభుత్వసిబ్బందికని కట్టబడిన ఒక వాడలో నిన్న సాయంత్రం కొలియు వద్ద నిరు పట్టుకుంటుండగా ఒకచిన్న విషపాము కూడా పడింది.

ఆ పాముకు భద్రంగా ఒక కూజాలో పెట్టి సానికరణశాస్త్రవేత్తలు రాలమంత్రి వద్దకు తీసుకు వెళ్ళగా దర్శిస్తూ జరిపిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

మాస్కోలో ప్రదర్శనలు చేసిన ముగ్గురిని బహిష్కరిస్తూ ఉత్తర్వు

మాస్కో, అక్టోబర్ 11 (ఎ.పి)

చెక్ పరిణామాలపై ఆగస్టు 21న రెడ్ స్క్వేర్‌లో ప్రదర్శనలు జరిపిన ముగ్గురు మేధావులను మాస్కో నుండి బహిష్కరించారు, మరో ఇద్దరు ఇంటర్ కాంప్‌లో కొన్నాళ్ళు గడపాలని శిక్ష విధించారు.

'కనీసవేతనాలు ఇవ్వనిరాకరిస్తే దేశంలో అంతర్యుద్ధ ప్రమాదం'

కేరళ రవాణామంత్రి హెచ్చరిక: నేటి వ్యవస్థలో ఆమూలాగ్రంగా మార్పులు అవసరమని సూచన

త్రివేండం, అక్టోబర్ 11 (యు.ఎన్.ఐ)

జీవితావసరాలకు సరిపోయే కనీస వేతనం కార్మికులకు లభించవలసిందే అభ్యర్థనను సాంఘిక న్యాయసూత్రాలు దృష్ట్యా కేరళ ప్రభుత్వం పరిశీలించిందని రాష్ట్ర రవాణామంత్రి ఇబిచిబాబా ప్రకటించారు.

ఆ అంశం పై సాంఘిక శాస్త్ర అధ్యయన వర్గం ఏర్పాటుచేసిన గోష్ఠిలో గతరాత్రి ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

ప్రభుత్వ అర్థిక సోపానమ దృష్టిలో పెట్టుకొని కేరళ ప్రభుత్వం ఆ వేతన పద్ధతుల్లను పరిశీలించలేదు. నేటి సామాజిక వ్యవస్థలో మౌలికమైన మార్పులు జరిగితేతప్ప అసమస్యకు పరిష్కారమార్గం లభించదు. కేవలం ప్రజాలు నిలబెట్టుకోవడం ఎలాగా అని సామాన్యుడు సతమతమవుతున్నాడు. దేశం నేడు అటు వంటి విషమ పరిస్థితిలో చిక్కుకున్నది. గ్రామీణ వర్గానికి కనీస వేతనం లభించేయే నిరాకరిస్తే అంతర్యుద్ధం వంటి ప్రమాదం ఉన్నదని ఆయన హెచ్చరించారు.

సెప్టెంబరు 19వ తేదీవాడు జరిగిన జాతీయ బంద్ విజయవంతమైనదనీ, దాని పరిణామాలు మొత్తం ఇక ముందు రగులుకొనే అన్నట్టుగా జ్వాలలనే సూచిస్తున్నాయనీ కూడా శ్రీ ఇబిచిబాబా అన్నారు.

జీవితావసరాలకు సరిపోయే కనీస వేతనం మంజూరు చేయవలసిన ఆవశ్యకతకు విరిగిన కేరళ ఎన్.జి.వోల సంఘాధ్యక్షుడు శ్రీ ఇ. పద్మనాభన్ ప్రసంగిస్తూ, ఆ సమస్యను పరిశీలించిన దని రాష్ట్ర రవాణామంత్రి ఇబిచిబాబా ప్రకటించారు.

176కోట్ల డాలర్ల మేర విదేశాలకు అమెరికా సహాయం

ప్రతినిధుల సభలో బిలుఆమోదం

వాషింగ్టన్, అక్టోబర్ 11 (రాయిటర్)

175కోట్ల 6కోటల డాలర్ల మేర విదేశాలకు సహాయం అందజేయడానికి ఉద్దేశించిన బిలును అమెరికా ప్రతినిధుల సభ నిన్న ఆమోదించినది.

గత ఇరవై సంవత్సరాల చరిత్రలో ఇంత అప్పునమొత్తాన్ని సహాయంగా ఇవ్వడం ఇదే ప్రథమం.

సహాయ మొత్తాన్ని హెచ్చించాలని వైట్‌హౌస్ జరిగిన యత్నాలన్నీ విఫలమైనాయి.

భారత పాకిస్తాన్ తదితర 18దేశాలకు 81కోట్ల డాలర్ల మేరరుణ సహాయం అందజేయాలనే మరో తీర్మానాన్ని కూడా సభ ఆమోదించినది. ఆ మొత్తంలో అరికభాగం భారత, పాకిస్తానులకు లభిస్తుంది.

కేరళలో రాష్ట్రపతి పాలన విధింపు శ్రేయస్కరం కాదు

పౌర భవిష్యత్తు దృష్ట్యా కేంద్ర కాంగ్రెస్ నాయకులభిప్రాయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 11 (యు.ఎన్.ఐ)

కేరళలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలని కొందరు ప్రవేశ కాంగ్రెస్ వాదులు కోరినప్పటికీ కేంద్రనాయకులు మాత్రం దానికి సుముఖులుగా లేనట్లు తెలిసింది.

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీయుతుడు దేవరాజ్ అర్స్ రాష్ట్రపతి పాలన విధించడం సముచితమేనని కేంద్రనాయకులు అన్నారు. అంతేకాక కేరళలో అంత క్లిష్టమైన పరిస్థితి కూడా లేదని వారు అన్నారు.

కేంద్రప్రభుత్వోద్యోగుల సమ్మెను అణచివేయడానికి పారిపోయిన అరవైమంది ఉద్యోగులను చేరవలసిందిగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఉద్యోగులు తమ కోర్కెల సాధించుకోగలరని ఆయన అన్నారు. ఉద్యోగుల సంఘాల నాయకులు శ్రీయుతులు ఎస్. ఎమ్. జెథ్వాని, పీటర్ అల్వారిస్, ప్రియగుప్త, పి. జ్ఞానయ్య కూడా అక్కడ ఉన్నారు.

యు. ఎన్. ఐ ఇలా తెలుపుతున్నది.

ఉద్యోగులపై కక్ష సాధించుకోవడానికి, వారిని అణచి వేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తూండడం వల్లనే ఉద్యోగుల నాయకులు నేడు నిరాహారదీక్ష ప్రారంభించ వలసి వచ్చిందని, ప్రభుత్వం ఈ పద్ధతికి స్వస్తి చెప్పాలని ఢిల్లీలోని వివిధ ప్రతిపక్ష పార్టీల నాయకులు నేడు కోరారు.

సెప్టెంబర్ 19వాటి సమ్మె తరువాత పర్యవసించిన పరిస్థితులను ఈ నాయకులు చర్చించారు. తరువాత వారు నలుగురు కేంద్ర ప్రభుత్వోద్యోగుల నాయకులు నిరాహార దీక్షజరుపుతున్న కృష్ణ మేనన్ వద్దకు ఊరేగింపుగా వెళ్ళారు.

సమ్మెలో పాల్గొన్న కారణంగా తొలగించిన ఉద్యోగులకు తిరిగి ఉద్యోగాలివ్వడంపై నిర్ణయం గైకొనడంలో ప్రభుత్వ జాప్యంవల్ల అసంతృప్తిచెందిన సంయుక్త కార్యాచరణసమితి ప్రభుత్వ అన్నిశాఖలలోనూ తిరిగి "నియమాల మేర పనిచేయి" ఉద్యమం ప్రారంభించాలని నిర్ణయించింది.

సంయుక్త కార్యాచరణసమితి కార్యదర్శి శ్రీ పీటర్ అల్వారిస్ అనుబంధశాఖలన్నిటికి సర్క్యులర్లు పంపుతూ, ప్రభుత్వం కక్షసాధింపునకు వత్తిడి చేస్తేవరకూ నియమాలరీత్యా చేయవలసిన పనికంటే ఎక్కువగా పని చేయరాదనిఆదేశించారు.

హైదరాబాద్‌లో నేడు వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలముందు ఉద్యోగులు ప్రదర్శనలు జరిపారు. అక్టోబర్ నుండి నిరాహారదీక్షల పరంపర ప్రారంభమవుతుందని 15, 16 తేదీలలో లహరంగ సభలు జరుగుతాయని, 17వ తేదీన రాష్ట్రపతి వద్దకు ఊరేగింపుగా వెళ్ళాలని సంయుక్త కార్యాచరణసమితి ప్రతినిధి చెప్పారు.

వరదల కారణంగా ఎన్నికల నిర్వహణ వాదాపు అసాధ్యం

బెంగాల్ గవర్నర్ ధర్మవీర వివరణ

కలకత్తా, అక్టోబర్ 11 (యు.పి.ఐ) వరదలకు గురయిన జిల్లాలు కాకుండా మిగిలిన అన్ని పాయకుల కూడా అక్టోబర్ లో నవంబర్ లో ఎన్నికలు జరపడం "అసాధ్యం" అని బెంగాల్ గవర్నర్ శ్రీ ధర్మవీర ఇక్కడ కమిషనర్ కు తెలిపినట్లు తెలిసింది.

శ్రీ ధర్మవీర బెంగాల్ ఉత్తర ప్రాంతం పర్యటించి నేటి ఉదయం అక్కడికి తిరిగి వచ్చారు. రైటర్స్ భవనంలో శ్రీ ఎస్. పి. సేన్ వర్మతో సంప్రదింపులు జరిపారు.

నిన్న పదిరోజులు పూర్, మాలా జిల్లాలలో కొన్ని భాగాలు కూడా వరదల వల్ల చాలా దెబ్బతిన్నాయని గవర్నర్ తనకు చెప్పారని తరువాత శ్రీ సేన్‌వర్మ విలేకరులకు తెలియజేశారు.

ఇది తమ వ్యక్తిగత అభిప్రాయమని గవర్నర్ శ్రీ ధర్మవీర పేర్కొనగా ఎన్నికల తేదీ గురించి నేటి రాత్రి ఢిల్లీ తిరిగి వెళ్ళిన తరువాత తుదినిర్ణయం గైకొంటామనీ, వారాంతం నాటికల్లా ప్రకటిస్తామనీ శ్రీ సేన్‌వర్మ చెప్పారని తెలుస్తోంది.

డాక్టర్ ప్రైవేట్ ప్రాక్టీసు నిషేధానికి ప్రభుత్వం దృఢ నిశ్చయం

(ఆంధ్రభూమి ప్రతినిధి,
హైదరాబాద్, అక్టోబర్ 11)

ప్రభుత్వోద్యోగ లో ఉన్న డాక్టర్లు ప్రైవేట్ ప్రాక్టీసు చేయడాన్ని నిషేధించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టుదల వదలించుకునే మాటన తెలియలేదు వచ్చే నెల మొదటి తేదీ నుండి ఈ నిషేధం అమలు లోకి వస్తుంది.

ఈ వ్యవహారంలో సంబంధించిన అన్ని వర్గాల వారి అభిప్రాయం తెలుసుకున్న తరువాత ప్రభుత్వం ఇప్పుడు ఈ నిషేధం అమలు చేయడానికి సంబంధించిన నియమావళి రూపొందిస్తున్నట్టు తెలుస్తున్నది.

ప్రైవేటు ప్రాక్టీసును మాత్రం ఇకముందు అనుమతించరు కాని వైద్య సలహాలు ఇవ్వడంపై ఎట్టి నిషేధం ఉండబోదనీ, మొదటి సారి రోగిని పరీక్షించినప్పుడు వెయిట్లు వది హేను రూపాయలు మామూలు డాక్టరు 10 రూపాయలు ఫీజు పుచ్చుకోవచ్చు ఆ తరువాత ప్రతిదఫా ఏడు రూపాయల ఫీజు రోగి వద్ద నుండి స్వీకరించ వచ్చు.

ఇప్పుడు రూపొందిస్తున్న నియమావళిలోట్టి, ఈ సలహా ఫీజులో కూలుగవడం కూడా ఉండదు అని తెలుస్తోంది.

అత్యవసరంగా చూడవలసి వచ్చినేమల నివేదనలో పరీక్షించి సలహా ఇచ్చే స్పెషలిస్టులయితే 8రూపాయలు మామూలు డాక్టర్లయితే 2రూపాయలు చొప్పున నమోదుచేయవచ్చు ఈ ఫీజులో ఐదవవంతు డాక్టరుకు ఇస్తారు.

కాని కూలు ఇటువంటి కేసులకు చూస్తున్నట్టు డాక్టరు 24 గంటలలోగా ప్రభుత్వానికి విధిగా తెలియ చేయాల్సి ఉంటుందట.

ఫీజుతీసుకొని సలహా ఇచ్చేవిభాగాలు ఇప్పుడు ఉన్నవి ప్రభుత్వ ఆస్పత్రులలో పెంచుతారు.

ప్రైవేటు ప్రాక్టీసు నిషేధించినందుకు ప్రతి రిపిలీ సరవకు వేతనంలో సగం మొత్తం అంటే రెండవ రూపాయలకు మించని మొత్తం నష్టపరిహారంగా ప్రతివేళా ముట్టజెబుతారు. ఇదే విధంగా అస్పెస్టెంట్ సర్జన్లకు 250 రూపాయలకు మించకుండా వేతనంలో సగం ప్రతివేళా నష్టపరిహారంగా చెల్లిస్తారు.

ప్రధాని ఇందిర బస చేస్తున్నచోట కలకలం

కలిగించిన సంఘటన

కొలంబో, అక్టోబర్ 11

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇక్కడ బసచేస్తున్న క్లబ్బు భవనంలో నిన్న బుధవారం రాత్రి ఆకస్మికంగా కలుపు పుట్టు, కిటికీలు అదాలు పగిలిన చప్పుడు వినవడగా కొంత కలకలం ఏర్పడింది.

ఏమి జరిగినదో తెలుసు కొనడానికై ఇరుదేశాల ప్రతినిధులు, శ్రీమతి ఇందిరాగాంధీ సహచరులు హడావిడిగా పరాంగణాలలోకి పరుగెత్తారు.

శ్రీమతి ఇందిరాగాంధీ గది వెలుపల ఆరుకుగాఉన్న పరాంగణాలో గ సీడ్యూటిలోఉన్న కాపలాదారు చేతిలోని తుపాకి మీద తలుపుకు తగిలి అద్దాలు పగిలినట్లు తెలిసినది

ప్రధాని ఇందిరకు వెనిజులాలో ఘనస్వాగతం

కారకాస్, అక్టోబర్ 11 (రాయిటర్)

ప్రధాని ఇందిరాగాంధీ నిన్న వెనిజులా రాజధాని నగరానికి చేరుకొన్నారు. రాష్ట్రాధ్యక్షుడు కార్లోస్ లెవెల్లా స్వాగతం చెప్పారు.

దేశం సంపన్నంగా ఉండడం, ప్రజాస్వామ్య ప్రభుత్వం కలిగి ఉండడం వెనిజులా ప్రజలు ఎంతో సంతసించవలసిన విషయమని ప్రధానిఅన్నారు.

భారత వెనిజులా దేశాల మధ్య సాంస్కృతిక, పారిశ్రామిక సంబంధాలు పెంపొందగలవనిఆమె అభిప్రాయపడినట్టు వార్తలు.

వెనిజులాతో అణుశక్తి చికిత్సా రహస్యాల మీద ప్రధాని ఇందిరాగాంధీ చేయబోయే చర్చలు విజయవంతమగా వేలాదిరూపాయలు పెంపొందించాయి.

జయప్రకాశ్ సూచనకు అబ్దుల్లా తిరస్కృతి

"స్వాతంత్ర్యానికై" పోరాడవలసినదిగా కాశ్మీర్ ప్రజలకు పిలుపుగొడుతూ ప్రసంగం

శ్రీనగర్, అక్టోబర్ 11 (పి.టి.ఐ; యు.ఎన్.ఐ)

భారతయూనియన్‌లో అంతర్భాగమన్న ప్రాతిపదికపై కాశ్మీర్ సమస్యకు పరిష్కారమార్గం అన్వేషించాలన్న శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విజ్ఞప్తిని షేక్ అబ్దుల్లా నేటి సాయంత్రం బహిరంగంగా తిరస్కరించారు.

అబ్దుల్లా ఇక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తూ, "కాశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తి పాదించడానికి విజయమో వీరస్వర్గమో" అనుకొని రంగంలోదుముకోవలసినదిగా పిలుపు ఇచ్చారు.

"స్వాతంత్ర్యాన్ని కోల్పోకుండా అర్థించుకోవాలి కాని ఎదో దయతలచి మనకు గా ఇచ్చివేయగల్గిన విషయాన్ని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కు, ఆయన ద్వారా భారత దేశానికి విన్నవించుకోవలసి వస్తుందా" అని అబ్దుల్లా అన్నారు.

అబ్దుల్లా ప్రసంగం వల్ల కాని, వళ్ళకోవడం వల్ల కాని, ప్రజానీకంలో కొందరు "విసుగుపుట్టి" అని అరవడమూ కాని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఆ దోళనకు చెందినట్టు కనిపించలేదు.

కాశ్మీర్ ప్రజల సమస్యలను మార్చివేసి పరిష్కారమార్గం పరదేశ పరిస్థితుల పరిమితిలో లోబడి ఉండాలని శ్రీ జయప్రకాశ్ మరోసారి వక్కాణించారు.

ఇక్కడ ప్రజాని వెనుకటి అనగా వాళ్ళస్వేచ్ఛ యోచనకు తప్పుడు అడుకూలంగా ఉండిపోవాలని ఇతర తత్వాత్మక పరిస్థితులు పూర్తిగా మారిపోయినందుకు ఆయన ఆ అభిప్రాయాన్ని మార్చుకున్నారని శ్రీ జయప్రకాశ్ చెప్పినప్పుడు ప్రజలలో కొందరు "విసుగుపుట్టి" అని అరిచారు.

అబ్దుల్లా తన ప్రసంగంలో, భారత ప్రభుత్వం మనకు పరోక్షమైనందుకు పరిష్కారం అన్నదే అసలు విషయంకాదని, కాశ్మీర్ ప్రజలు పరదేశాన్ని పాదించడమనుకుంటే వారు సమస్యకు కృషి చేయాలన్నారని ముఖ్యవిషయమని చెప్పారు. అనిర్ధారిత విషయాలతో సమూలంగా వాళ్ళనం కావడానికి వారు సిద్ధపడి ఉండాలని అన్నారు.

కాశ్మీర్ సమస్యకు పరిష్కారమార్గాన్ని అన్వేషించడానికై భారత దేశం, పాకిస్తాన్, అమెరికా, కాశ్మీర్ రాష్ట్ర ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని షేక్ అబ్దుల్లా నేడు సూచించారు.

ఎవరైనా మధ్యవర్తులూడు పక్షాల ప్రతినిధులను సమావేశ పరచాలని ఇక్కడ కాశ్మీర్ రాష్ట్ర ప్రజలు సమ్మేళనంలో అధ్యక్షోపన్యాసంలో అబ్దుల్లా చెప్పారు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి గతంలో సూచించినవివిధ ప్రతిపాదనలను వారు పరిశీలించాలి. అవాంఛనీయం, అసాధ్యము అనుకున్నవాటిని కొట్టివేసుకోవాలి. కాశ్మీర్ ప్రజల అభిప్రాయం స్వయంనిర్ణయాధికారం కోర్కెకు అనుగుణంగాను, భారత, పాకిస్తానులకు గౌరవప్రదంగాను ఉండే పరిష్కార మార్గాన్ని రూపొందించాలని ఆయన అన్నారు.

మూడుపక్షాల వారిని ఒక వేదిక మీదకుతీసుకొని రావడానికి ఇంతవరకు జరిగిన ప్రయత్నాలు ఫలించలేదనివిచారం వ్యక్తంచేశారు. భారత ప్రభుత్వ వాయకులు చేసిన కొన్నిప్రకటనల వల్ల, కాశ్మీర్ రాష్ట్ర ప్రజల ప్రతినిధుల నిరీక్షణ పోయి ఇటీవలి చర్యలవల్ల పరిస్థితి మరింత చెడిపోయినదని ఆయన అన్నారు. కాశ్మీర్ సమస్య కారణంగా ప్రజలు బాధపడుతున్నారనీ, భారత పాకిస్తాన్ సంబంధాలు చెడిపోయినవనీ, అందువల్ల ఈ సమస్యను వీలయిన త్వరలో పరిష్కరించాలని అబ్దుల్లా చెప్పారు.

"కాశ్మీర్ రక్షణకు అన్యగామ్యరమితి హామీ ఉంటుట్లు కాశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తి" అనే ప్రతిపాదనతో పరిష్కారానికి ఆయన పెక్కు సూచనలు చేసారు.

అబ్దుల్లా ఆమోదాన ప్రతికలో లోగడ ప్రాసిన ఒకవ్యాసంలో ఈ ప్రతిపాదనలు

అబ్దుల్లా సూచనల తిరస్కృతి తథ్యం

న్యూఢిల్లీ, కాశ్మీర్ సమస్యకు పరిష్కారమార్గం అన్వేషించడానికి భారత పాకిస్తాన్ కాశ్మీర్ ప్రతినిధుల సమావేశం జరగాలని షేక్ అబ్దుల్లా చేసిన ప్రతిపాదనను కేంద్రప్రభుత్వం తిరస్కరించడం తథ్యమని ఢిల్లీలో అధికార వర్గాల వారు నేడు చెప్పారు.

కాశ్మీర్ ప్రజల సమ్మేళనంలో అబ్దుల్లా చేసిన సూచనలు, చిరకాలం క్రితమే పరిష్కారమై పోయిన కాశ్మీర్ సమస్యను తిరగతోడడానికి మరోసారి ప్రయత్నమేనని అదే వర్గాల వారు అన్నారు.

త్రైపాక్షిక సమావేశం పరిశీలించదగిన అంశాలుగా అబ్దుల్లా పేర్కొన్న ప్రతిపాదనలన్నిటిని ప్రభుత్వంగతంలో తోసివుచ్చిన దని ఆ వర్గాల వారు చెప్పారు.

పాకిస్తాన్‌కు రష్యా ఆయుధ సరఫరా ప్రమాదకరం

వాషింగ్టన్ పత్రికాగోష్ఠిలో భగత్ ప్రకటన

వాషింగ్టన్, అక్టోబర్ 11 (రాయిటర్)

పాకిస్తానుకు ఆయుధాలు సరఫరా చేయడమంటే ఉద్రిక్త పరిస్థితి కల్పించడమేనని భారత ప్రభుత్వం తన ఆందోళనను తెలపినప్పటికీ రష్యాప్రధాని కాదని గమనించినట్టు కనిపించలేదని విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నిన్న ఇక్కడ పత్రికావిలేకరులగోష్ఠిలో ప్రసంగిస్తూ చెప్పారు.

రష్యాతో స్నేహసంబంధాలనే కాంక్షించినప్పటికీ పాకిస్తానుకునంపే ఆయుధాలు తమపై పే ప్రయోగించబడతాయనే విషయంకూడా ఇండియాకు తెలుసునని ఆయన చెప్పారు.

పాకిస్తానుకు రష్యా ఎంత మేర ఆయుధ సహాయం అందజేస్తున్నదీ తెలియదనీ, అందువల్ల దాని విశ్వాసాన్ని గురించి అంచనా వేయడాలు కష్టమనీ ఆయన చెప్పారు.

ఉత్తర, దక్షిణ వియత్నాంలోను అగ్నేయాసియాలోనూ ఇతరులెవరూ జోక్యం కలుగకుండా శాంతిచర్చలు జరుగుతున్న యత్నాలను ఇండియా సమర్థిస్తుంది. అంతర్జాతీయ నిర్మూలనా ప్రక్రియలో ఇండియాతనపాత్రను నిర్వహిస్తుందని ఆయన చెప్పారు.

రష్యాకు రహస్యాలు దాటవేయ ప్రయత్నించిన నాటో అధికారి అరెస్టు

బ్రస్సెల్స్, అక్టోబర్ 11 (యు.పి.ఐ)

నాటో కూటమి దేశాలకు పంపబడిన రహస్యాలను దాటవేయ యత్నించారనే నేరంపై టర్కీకి చెందిన ఒక నాటో ఉన్నతాధికారిని అరెస్టుచేశారు.

ఆ అధికారి పేరు మాత్రం నాటో వర్గాలవారు తెలుపలేదు.

పోలియట్ ఏజెంట్లకు నాటోపనే నిమిత్తం గత వెల 12వ తేదీన కొన్ని ముఖ్యమైన పత్రాలను పోటోతీస్తున్నప్పుడు ఆయనను అరెస్టుచేశారు.

టర్కీ అధికారులు ఆయనను అంకారా తీసుకు వెళ్ళారు.

బెల్జియాలోని రష్యా ఆశ్రమం చదవడానికి నాటో కూటమి నేరంకు సన్నద్ధంగా ఉంచడానికిగాను అరెస్టులు రోజూ సమావేశాలు జరుపుతున్న తరుణంలో ఆ అరెస్టు జరిగింది.

ఫ్రెంచి యూనివర్సిటీలకు సంస్కార స్వేచ్ఛ

విద్యావిధానంలో తీవ్రమైన సంస్కరణలు ఉద్దేశించిన బిల్లుకు పార్లమెంటు ఆమోదం

పారిస్, అక్టోబర్ 11 (రాయిటర్)

ఫ్రెంచి యూనివర్సిటీల విద్యావిధానంలో పూర్వం ఎన్నడూ లేనంతటి తీవ్రమైన సంస్కరణలను ప్రవేశపెట్టే బిల్లును ఫ్రెంచ్ పార్లమెంటు నేడు ఆమోదించింది.

విద్యాశాఖా మంత్రి ఎడ్గార్ ఫౌరే ప్రవేశపెట్టిన ఈ బిల్లుపై నేడు ఓటింగ్ జరిగినప్పుడు 441 మంది సభ్యులు అనుకూలంగా ఓటు చేశారు. ఏ ఒక్కరూ వ్యతిరేకించలేదు. కాని 89 మంది తటస్థంగా ఉన్నారు.

గత సంవత్సరం విద్యార్థుల చాయకత్వాన జరిగిన తిరుగుబాటును పురస్కరించుకొని ఇప్పుడు ఈ సంస్కరణలను ప్రవేశపెట్టారు. 150 సంవత్సరాల క్రితం వెలోలియన్ చక్రవర్తి కాలంలో ఈ విద్యావిధానం లో ఇంతవరకు ఇంత తీవ్రమైన సంస్కరణలు ఎప్పుడూ ప్రవేశపెట్టలేదు.

ఈ బిల్లు అమలులోకి వచ్చిన తరువాత యూనివర్సిటీలకు విపరీతమైన స్వేచ్ఛలభించింది. ప్రభుత్వ చెప్పుచేతలలో ఉండవలసిన లేదు యూనివర్సిటీల భవిష్యత్తును, విద్యాప్రమాణం రూపొందించడంలోనూ పరిపాలనలోనూ విద్యార్థులు భాగస్వాములుగా ఉంటారు కాబట్టి అలా గురించి ఇక ముందు యూనివర్సిటీలలో స్వేచ్ఛగా చర్చించవచ్చు.

థాంపలేండ్ నుండి బిస్కాం కొనుగోలుకు ప్రభుత్వ యత్నాలు

కాశ్మీర్, అక్టోబర్ 11 (ఎ.ఎఫ్.పి)

థాయిలేండ్ నుండి మరోకొత్తఆర్థిక మొత్తంలో బియ్యం కొనుగోలు చేయడానికి భారత ప్రభుత్వం చర్చలు జరుపుతున్నట్లు ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వశాఖ ఉపమంత్రి లెఫ్టినెంట్ జనరల్ అవర్న్ చింతాశాస్త్రిండ తెలిపారు

ఈ సంవత్సరం ఇప్పటికే 14లక్షల టన్నులమేర బియ్యం థాయిలేండ్ నుండి ఇండియా కొనుగోలు చేసింది. ఇప్పుడు జరుగుతున్న చర్చలకు సంబంధించిన ధాన్యాన్నికూడా ఈసంవత్సరమేరకాలా చేయడానికి అవకాశం ఉన్నది.

ఆంధ్రభూమి
శనివారం 12 అక్టోబర్ 1968

కాశ్మీర్ సమస్య—కేంద్ర కర్తవ్యం

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ కాశ్మీర్ ప్రతిపత్తినిగురించి తన అభిప్రాయాన్ని సూటిగా స్పష్టంగా చేశారు. షేక్ అబ్దుల్లా పట్టుదల ఫలితంగా కాశ్మీర్ పై పిసైట్ ఫ్రంట్ నాయకులు శ్రీనగర్ లో ఏర్పాటుచేసిన సదస్సునకు మొన్న ప్రారంభోత్సవంచేస్తూ కాశ్మీర్ భారత దేశంలో భాగంకాదని ఎవరు వాదించినా కాశ్మీర్ ను భారత దేశం నుండి విడదీసే యత్నం జరిపినా సమస్య పరిష్కారం అసాధ్యమని స్పష్టంచేశారు అటి పరిష్కారమార్గానికి వేటి భారతప్రభుత్వమేకాక, భవిష్యత్తులో అధికారంలోనికి వచ్చే ఏ ప్రభుత్వమూ అంగీకరించడం అసంభవమన్నారు.

ఎక్కడికక్కడ మనం సంతృప్తిపడాలి. శ్రీ జయప్రకాశ్ నారాయణ ఆమేరకైనా యథార్థాన్ని గట్టిగా చెప్పడానికి సాహసించారు.

అటుమండి చూసి, రాజకీయ వాస్తవికతలను అంగీకరిస్తే పాకిస్తాన్ ప్రభుత్వంనైతం సరిగ్గా అదేస్థితిలో ఉంది కాశ్మీర్ విషయంలో "రాజీ" అనేమాట పొరపాటునైనా పలకడానికి వేటి అయూబ్ ఖాన్ ప్రభుత్వానికి అసాధ్య. భవిష్యత్తులోని పాకిస్తాన్ ప్రభుత్వాలకు అంతకన్నా అసాధ్యం. రెండు దశాబ్దాల ఉద్రిక్త ప్రచారఫలితమది. పాక్ ప్రెసిడెంటు అయూబ్ ఖాన్ నియంతకాకచ్చును కాని మనిషిమైన ప్రభుత్వాన్ని నెలకొల్పి. తిరుగులేని రాజకీయాధికారాన్ని తన గుప్పెటలోనికి తీసుకున్నారు.

ఆయన వైదేశికవిధానం పాకిస్తాన్‌కు ఎన్నో లాభాలను చేకూర్చిపెట్టింది. అమెరికా, చైనా, రష్యా— మూడు అగ్రరాజ్యాల మద్దతును సంపాదించారు. నిజంగా అది ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ వ్యక్తిగత ప్రతిభకు తిరుగులేని తార్కాణం.

ఆయన పరిశుద్ధమైన అవకాశవాది అని విమర్శించడం తేలికే. తాను అవకాశవాదినని బహుశా ఆయనకూడా అంగీకరిస్తారు. ఇక్కడ చిన్న ప్రశ్న— అంతర్జాతీయరంగంలో అవకాశవాదం మినహా ఇతరసూత్రాలేమైనా ఉన్నవా? ప్రత్యర్థి అయితేనేంగాక, ఆయన రాజకీయచాతుర్యాన్ని అభినందించి తీరాలి. భారత-పాకిస్తాన్ సంఘర్షణ [నిజానికది యుద్ధం] తరువాత, మన జనరల్ చౌధరీ విలేకరులగోష్ఠిలో ప్రసంగిస్తూ, "ప్రత్యర్థిబలాన్ని ఎన్నడూ తక్కువఅంచనా వేయకూడదు."- అన్నారు.

ప్రత్యర్థివ్యూహాలను ముందుగానే ఊహించి వాటిని వమ్ము చేసే ప్రతి వ్యూహాలను సిద్ధం చేసుకోవడంలోనే రాజ్యతంత్ర నైపుణ్యం రుజువవుతుంది. అంతర్జాతీయ రాజకీయరంగంలో నీతి, -అవినీతి,- అని భావించడం వసితనం రెండు టికీ అతీతమైనది రాజ్యతంత్రం. జాతీయ స్వప్రయోజనాలను సాధించి, బలాన్ని పెంచుకోవడమొక్కటే "నీతి".

సోవియట్ రష్యా పాలకవర్గం చకనవేకియా దేశాన్ని దారుణంగా ఆక్రమించి కూర్చున్నది. అమానుషంగా హింసించింది. తక్కిన ప్రపంచదేశాలు ఏంచేశాయి? రష్యా చర్యను తీవ్రంగా ఖండించాయి. [మన ప్రభుత్వం గట్టిగా ఖండించడానికి కూడా తటపటాయించింది.] ఖండనలవల్ల రష్యాకు నష్టంలేదు చకస్లవేకియాకు సహాయంలేదు అత్యగ్రరాజ్యమైన అమెరికా ప్రభుత్వం తీవ్రమైన ఆక్షేపణ తెలిపి అంతటితో ఆగిపోయింది ఐక్యరాజ్యసమితి, భద్రతామండలి,- చిన్నరాజ్యాలను బెదిరిస్తాయిగానీ అగ్రరాజ్యాలజోలికి పోలేవు.

నైతికంగా, రాజ్యాంగరీత్యా, అంతర్జాతీయ న్యాయ సూత్రాలరీత్యా— ఏవిధంగా చూసినా, కాశ్మీర్ మనదేశంలో అంతర్భాగం. తిరుగులేని సత్యమది

అతే, రెండు దశాబ్దాలనుండి మన కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న అవకతవక విధానాలవల్ల సమస్య నేటికీ చిక్కు కల్గిస్తున్నది. కేంద్రం ఎన్నో పొరపాట్లుచేసింది కాశ్మీర్ మనదేశంలో భాగమని మొదటినుండీ గట్టిగా ప్రకటిస్తున్నాము అటువంటప్పుడు కొన్నికొన్ని ప్రత్యేక రక్షణలను కల్పించడంలో అర్థం లేదు. ప్రారంభంలోనే వివిధాన్ని పూర్తిచేసి తక్కిన ప్రాంతాల వలెనే పరిపాలించుంటే, అక్కడితో సమస్య సమసిపోయేది ప్రత్యేక ప్రతిపత్తి అనేవరికి బోలెడు విశేష పరిణామాలు తలయెత్తుతాయి.

ఏ సమస్యనైనా మొగ్గలోనే తుంచివేయాలి రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 ను ఎన్నడో రద్దుచేయవలసింది "మెజారిటీ"-"మైనారిటీ"వర్గాలు అనే పద్ధతి ఆలోచనను పాలకవర్గమే విడవాడలేనిస్థితిలో ఉన్నప్పుడు ప్రజలు ఎలా విడనాడుతారు? అవకాశవాద నాయకులకు చక్కని ప్రచారసాధనమది ప్రతి రాష్ట్రంలోనూ అనేకవర్గాలుంటాయి. ఎవరూ వేరై నవర్గం కారని అందరూ భారతీయులేనని. అందరికూ బోధపడేరీతిలో వ్యవహరించినవాడు అవకాశవాదుల ఉద్యమాలకు తావుండేది కాదు.

మన కేంద్ర పాలకవర్గం కాశ్మీర్ సమస్య పట్ల నిర్దిష్టమైన సూటియైన విధానాన్ని అవలంబించకుండా రకరకాల ప్రకటనలు చేయడానికి అలవాటుపడింది "కాశ్మీర్ ఖచ్చితంగా భారతదేశంలో భాగం. తిరుగులేని యథార్థమది. అవసరమైతే భారతీయులందరూ సర్వస్వ క్షులనూ ధారపోసి కాశ్మీర్ ను రక్షించుకుంటారు" అని కేంద్రం స్పష్టంచేస్తుంది

అంతవరకూ బాగున్నది దేశ ప్రజలందరూ ప్రభుత్వానికి అండగా నిలుస్తారు

అలా స్పష్టంచేస్తూనే,- "కాశ్మీర్ గురించి పాకిస్తాన్ తో చర్చలు జరపడానికి సంసిద్ధంగా ఉన్నాము." అంటుంది కేంద్రం

మన భూభాగంగురించి చర్చలు దేనికో? వీహారు మధ్యప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ — రాష్ట్రాలగురించి [ఉదాహరణకు] చర్చలు జరుపుతామా? కాశ్మీర్ రాష్ట్రం అటువంటిదే గదా?

పరిహద్దురాష్ట్రం కాబట్టి చర్చలకు అంగీకరించడంలో అసమంజసం లేదంటే అస్సామ్‌కూడా పరిహద్దురాష్ట్రమేకదా?

చారిత్రాత్మకమైన ఇతర కారణాలున్నాయనడం కూడా అర్థరహితం కిలీనంతర్యాత చర్చలకు తావులేదు.

ఇటువంటి ప్రకటనలు, ప్రత్యేక ప్రతిపత్తి కొనసాగింపు, విదేశరాజ్యాలకు ఆశ్చర్యకరంగా ఉంటాయి

షేక్ అబులాకు మన విధానంలోని బలహీనతలు తెలుసు, వాటిని నేర్పుగా ఉపయోగించుకుని రక్షణచేర్పాలని ఆయన ప్రయత్నిస్తున్నాడు. పైగా అనవసరంగా మన ప్రభుత్వం ఆయనను "హీరో"ను చేసింది

పెబిసైటు ఫ్రంటును నిషేధించకపోవడం పెద్ద పొరపాటు అబుల్లా ఏర్పాటుచేసిన సదస్సును ముందుగానే నిషేధించవలసింది. కీలకప్రాంతమైన రాష్ట్రంలో యిటువంటి కార్యకలాపాలను అనుమతించరాదు

కాశ్మీర్ మనదేశంలో భాగంకాదని దివాన్లే సమస్య పరిష్కారంకాదని హెచ్చరించిన శ్రీ జయప్రకాశ్ నారాయణ అదేప్రసంగంలో తన అభిప్రాయాలను తానే ఖండించుకున్నారు భారతదేశంలో భాగంగా ఉంటూనే. జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేకప్రతిపత్తి సాధించడంకోసం కేంద్రప్రభుత్వంతో చర్చలు కొనసాగించాలన్నారు.

పైగా-పాకిస్తాన్ ఆక్షేపించడానికిగాని, ఫిర్యాదుచేయడానికిగాని ఎటువంటి అవకాశమూ లేనటి నిర్ణయాలను సదస్సు తీసుకోవాలన్నారు. ప్రత్యేక ప్రతిపత్తి కావాలని కేంద్రంతో చర్చలకు యత్నించడమే పాకిస్తానీకుచాలును. అది పాకిస్తాన్‌కు అవకాశమిచ్చినట్లు కాదా? జయప్రకాశ్‌గారి రాజకీయపుటాలోచనలు రానురాను దుర్భరమైన అయోమయంలో పడుతున్నవి.

కేంద్రప్రభుత్వపు కాశ్మీర్ విధానం ఇకనైనా నిర్దిష్ట రూపానికి వచ్చి పటిష్టమైన రాజ్యతంత్రాన్ని అనుసరించాలి. కీలకప్రాంతంలో విచ్ఛిన్నకరశక్తులను ఉపేక్షించే పద్ధతికి స్వస్తి చెప్పాలి.

పుష్కరప్రశస్తి- కృష్ణాపుష్కరము

ఈ సంవత్సరము అక్టోబరు 12వ తేదీ నుండి కృష్ణాపుష్కరము ప్రారంభమవుతోంది. అనగా కీలక రామసంవత్సర ఈశ్వరయుక్త బహుళ పంచమి శనివారము గురుడు కన్యారాశి ప్రవేశముతో యీ పుష్కరము ప్రారంభమవుతోంది.

అసలు యీ పుష్కరమనేది యెలా ప్రారంభమయిందో విచారిద్దాము. పూర్వము పుష్కరుడనే బ్రాహ్మణుడు పరమేశ్వరునిగూర్చి తపమాచరించి, మెప్పించివాడు. పరమేశ్వరుని అష్టమూర్తులలో నీరాకారము జలమయతత్వ నిర్ధిని పరమునా కోరుకొనినాడు. భక్తసులభుడగు భోలాశంకరుడనుగ్రహించినాడు. అప్పటినుండి పుష్కరుడు బ్రహ్మదేవునికమండలము దు వసించసాగినాడు. పుష్కరునివెంట దిక్పాలకులు, సమస్త దేవతలు యుండురు.

అట్లు కొంతకాలము జరిగిన పిదప దేవగురుడగు బృహస్పతి, బ్రహ్మను గూర్చి తపమాచరించి, ఆయన అనుగ్రహము బడసి, పుష్కరుడు తనవెంట యుండునటులవరమడిగెను. బ్రహ్మవలె యనెను కాని పుష్కరుడు దులకియ్యకొనలేదు. చివరకు, బృహస్పతి ఒక రాశి నడిమరియొక రాశికి మారునపుడు మొదటి పన్నెండురోజులు, ఆ రాశిని విడుచునప్పుడు చివరి పన్నెండు రోజులు, ఒకనది నుండి మరియొక నదిపై దృష్టి ప్రసరించినప్పుడు, మరియు తక్కిన రోజులలో మధ్యాహ్నము రెండు ముహూర్తముల కాలము పుష్కరుడు బృహస్పతి వెంట నుండునట్లొప్పందముకుదిరెను. అప్పటి నుండి, గురుడు ఒకరాశిలోనుండ, ఒక రాశికి మారునపుడు, మొదటిపన్నెండు రోజులు, ఆరాశి విడుచునప్పుడు చివరి పన్నెండు రోజులు, గురుడు నదిపై తనదృష్టి ప్రసరించునో ఆనదికి పుష్కరశాలముగ పరిగణింపబడును. ఇది చాల పవిత్ర సమయమని వేదోక్తి

ఇంత పుష్కరమహిమ. దేవేంద్రుడు అహల్యతో మారువేషమున వ్యభిచరించుటచే, గౌతముడాతని పై ప్రయోగించిన శపించెను. ఆ శాప ఫలితముగ, ఇంద్రుని దేహమంతయు భయంకరముగ యోనుల మయమయ్యెను. తన దుస్థితినిగూర్చి మిగుల చింతించి, దానిని బాపుకొనుటకై పద్మనందపునిగూర్చి తపస్సొనరించెను. బ్రహ్మదేవుడు కరుణించి, యాతని దుస్థితి బాపుటకై, మందాకినీ తీరమున, నాశపరస్సునిర్మించి తనకమండలములోని జల మందుంచి, దేవేంద్రుని అందు స్నానమాడవలసినదని యాదేశించెను. మహేంద్రుడాటే దిగానర్థి, పాపములాని పునీతుడయి, తన దుస్థితిని బాపుకొనెను. ఆ సరోవరమే పుష్కరతీర్థమని ప్రసిద్ధి వడసెను.

పుష్కరుడు, బృహస్పతివెంట, ఒక్కొక్కనది యందువసించునప్పుడందలి జలములత్యంత పవిత్రములై, సర్వతీర్థ మహిమోపేతములై విలసిలును.

మీదుమిక్కిలి, దిక్పాలకులు, సమస్త దేవతలు, పుష్కరునివెంట యుండుటచే అనమయమున, ఆనదులందు స్నానమాచరించ, సర్వతీర్థ సేవజాఫలమేగాక, సర్వదేవతాసేవజాఫలముగూడ సిద్ధించును.

పుష్కరయోగము ప్రాప్తించుపుణ్యనదులు పన్నెండుగలవు. అందు ముఖ్యములు గంగ, యమున, సరస్వతి, గోదావరి, కృష్ణ, కావేరి, రథ్య, తుంగభద్ర, భీమ, సింధు నర్మద, మున్నగునవి ఇందు కృష్ణానదికి ఉపనదులగు, తుంగభద్ర భీమానదులకుగూడ పుష్కరయోగము ప్రాప్తించుటగనుక కృష్ణానదికి, ఇట్లు కృష్ణా జలములకు, మూడు మారులు పుష్కరయోగము ప్రాప్తించుట, కృష్ణా ప్రాశస్త్యమును వెనోళ్ళనగ్గ దుచున్నది.

కృష్ణానది, ప్రస్థానము నుండుటకు కమనులని పిలువబడుచున్న, వివ్యోది పర్వతముల వరువలో, మహాబలేశ్వరమున కు పరముగా 40 వేళ్ళ దూరమున, గోముఖ క్షేత్రమందు జన్మించుచున్నది. ఇచ్చట గోముఖము నుండి శీతల జలములు పడుచున్నవి. అచ్చట మండి, శ్రీశైలము, వేదగిరి, అమరావతి, విజయవాడ శ్రీకాకుళము మున్నగు పుణ్యక్షేత్రముల ప్రక్కన నిమమడింపజేయుచు పరిపాలనుండలమందు లంగరు ధాన్యరాసులకు పప్పులు వోయించుచు, 800 వైళ్ళు ప్రయాణించి, హంసలదీవి వద్ద సాగరసంగమము గావించుచున్నది. ఇటి నదీమతల్లి ప్రజలకు ఐహికాముష్మిక సౌభాగ్యదాయినియయి, దివ్యావగయయి విలసిలుచున్నది.

ఇటి పవిత్రపూర్ణమైన, నదీమతల్లికి పుష్కరయోగము ప్రాప్తించు పుణ్యశాలము. ఆగడిక మహిమోపేతమై అక్షయపుణ్యదాయిని యగుచున్నది.

ఈ పవిత్ర పుష్కరశాలమున, స్నానాది పుణ్యకార్యము లాచరించి, పితృకర్మల నిర్వర్తించి, పితృదేవతలకు పిండప్రదానము పవిత్రపరచిన బాధ్యత, ప్రతి మానవునియందున్నది. ఆముష్మిక సౌభాగ్య సంపాదనకిదియొక దివ్యమయిన శాలము.

ఈ నదికంతయు పుష్కరయోగము ప్రాప్తించుటచే, పుణ్యక్షేత్ర విలసితమయిన, యీ నదీ ప్రాంతమంతయు, స్నానయోగ్యమయినను, విజయవాడ నగరమునకే పుష్కర సమయమున, యొక ప్రత్యేకతగలదు.

పరమశివావతారులైన, పూజ్యులు శ్రీ కంచి శంకరాచార్యులవారి చరణ పద్మిని, దేశమందు దిగ్గంతులైన వేదపండితుల మహాసభ, అక్టోబరు 11వ తేదీనుండి జరుగనున్నది. గత రెండున్నర శతాబ్దముల పారతంత్ర్యములోను, గత యిరువదేండ్ల స్వతంత్ర పరిపాలనలోను విస్మృతపథము పట్టిపోయి, నిశ్చాణమై యున్న, వేదవిద్యాభ్యాసమునకు, వేద సంస్కృతి పునరుద్ధరణ కమనరించివలసిన భవిష్యత్కార్యక్రమమును గూర్చిన నిర్ణయముకై, యీ మహాసభయుద్దేశింపబడినది. అందుచే నిదిస్వర్ణాక్షర సదృశ్యమగునదుకు నిస్సందేహము. హైందవ సోదరాగ్రేసరులు వారిగలరు. ఇటీ నదీమతల్లి ప్రజలకు ఐహికాముష్మిక సౌభాగ్యదాయినియయి, దివ్యావగయయి విలసిలుచున్నది.

ఇటి పవిత్రపూర్ణమైన, నదీమతల్లికి పుష్కరయోగము ప్రాప్తించు పుణ్యశాలము. ఆగడిక మహిమోపేతమై అక్షయపుణ్యదాయిని యగుచున్నది.

ఈ పవిత్ర పుష్కరశాలమున, స్నానాది పుణ్యకార్యము లాచరించి, పితృకర్మల నిర్వర్తించి, పితృదేవతలకు పిండప్రదానము పవిత్రపరచిన బాధ్యత, ప్రతి మానవునియందున్నది. ఆముష్మిక సౌభాగ్య సంపాదనకిదియొక దివ్యమయిన శాలము.

ఈ నదికంతయు పుష్కరయోగము ప్రాప్తించుటచే, పుణ్యక్షేత్ర విలసితమయిన, యీ నదీ ప్రాంతమంతయు, స్నానయోగ్యమయినను, విజయవాడ నగరమునకే పుష్కర సమయమున, యొక ప్రత్యేకతగలదు.

పరమశివావతారులైన, పూజ్యులు శ్రీ కంచి శంకరాచార్యులవారి చరణ పద్మిని, దేశమందు దిగ్గంతులైన వేదపండితుల మహాసభ, అక్టోబరు 11వ తేదీనుండి జరుగనున్నది. గత రెండున్నర శతాబ్దముల పారతంత్ర్యములోను, గత యిరువదేండ్ల స్వతంత్ర పరిపాలనలోను విస్మృతపథము పట్టిపోయి, నిశ్చాణమై యున్న, వేదవిద్యాభ్యాసమునకు, వేద సంస్కృతి పునరుద్ధరణ కమనరించివలసిన భవిష్యత్కార్యక్రమమును గూర్చిన నిర్ణయముకై, యీ మహాసభయుద్దేశింపబడినది. అందుచే నిదిస్వర్ణాక్షర సదృశ్యమగునదుకు నిస్సందేహము. హైందవ సోదరాగ్రేసరులు వారిగలరు. ఇటీ నదీమతల్లి ప్రజలకు ఐహికాముష్మిక సౌభాగ్యదాయినియయి, దివ్యావగయయి విలసిలుచున్నది.

ఇంతేగాక, ఈ పవిత్రపరుయమున, విశ్వ హిందూపరిషత్ ప్రాంతీయశాఖ మహాసభలుగూడ జరుగనున్నవి. ఇట్టి పుష్కరశాలము, విజయవాడయందు. హైందవ సంస్కృతి జాగృతికై, దివ్య వైశాలిక ప్రబోధ గానామృత సూత్రీకరణగానలదు. ఆముష్మిక సౌభాగ్యకాంక్షులయిన జనులు బంగారు యవకాశము మన పార్థక్యమొరిగించుకుని ధన్యులగుదురుగాక.

"భారతి"

రామానుజస్వామికి స్మృతి చిహ్నం ఏర్పాటుకు సూచన

హైదరాబాద్, అక్టోబర్ 11

ఇటీవల మరణించిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు వి.టి.వి. రామానుజస్వామికి శ్రీశైలంలో స్మారక చిహ్నం వెలకొల్పాలని మంత్రి శ్రీ రామలింగరాజు నిన్న ఇక్కడ సూచించారు.

శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో జరిగినసంతాపసభలో ప్రసంగిస్తూ శ్రీ రామలింగరాజు పైవిధంగా అన్నారు.

శ్రీ శైలం మల్లికార్జునస్వామిని, భ్రమరాంబను శ్రీ రామానుజస్వామి భక్తితో ఆరాధించారని, ఆయన శ్రీశైలంలోనే మరణించారని, అందువల్ల ఆయనకు శ్రీశైలంలో స్మృతి చిహ్నం వెలకొల్పితే సముచితంగా ఉంటుందని అన్నారు మాట్లాడారు.

ఏ కాపాయధరి దేవరాయధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీ కె. వామదేవరావు అధ్యక్షత వహించారు.

శ్రీ రామానుజస్వామి స్మృతి పట్ల సంతాపం తెలుపుతూ సభ ఒక తీర్మానం చేసినది

దీనిపై ప్రముఖులుకూడా సభలో ప్రసంగించారు.

శ్రీ పి. వి. ఆర్. శర్మ, శ్రీ పాల పళాయి, శ్రీమతి యల్లాప్రగడ సీతా కుమారి శ్రీ శాంతోజి వాసుదేవరావు శ్రీ ఎస్. శాస్త్రి, శ్రీ ఎ. సత్యనారాయణరావు

గుంటూరులో సంతాప సభ

ఆంధ్రదేశ ఆయుర్వేద మహామండలి అధ్యక్షులు శ్రీ వి. టి. వి. రామానుజస్వామి మృతి పట్ల సంతాపం తెలుపుటకై ఆయుర్వేదాచార్య శిష్యులు బ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షత తన సంతాప సభ జరిగినది. రామానుజస్వామి గురించి శ్రీయుతులు లింగమూర్తి అయ్యవారు నిరుపురావు పేతు మాధవరావు గురయ్య పంతులు మున్నగువారు ప్రసంగించారు. సమావేశములో యీ క్రింది తీర్మానములు ఆమోదించారు.

ఆయుర్వేదాభివృద్ధికై శ్రీశైలంలో మూలికా వనమును ఏర్పరచవలెనని చాలా కాలము నుంచి ప్రయత్నము చేయుచు అదే కృషిలో శ్రీ శైలక్షేత్రమునకు వెళ్లుచున్న గతులలో శ్రీ రామానుజస్వామిగారి జ్ఞాపకార్థము శ్రీశైలములో మూలికా వనమును ఏర్పాటు చేయుటకు ఆయుర్వేదవైద్యులందరును ప్రయత్నించవలెనని ఈ దుకు సహాయం చేయవలసిందని ప్రభుత్వాన్ని కోరారు.

తుంగభద్ర ప్రాజెక్టు సత్వర నిర్మాణానికై గవర్నర్‌కు విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 11
(ఎ ఎస్. ఎస్.)

ఖమ్మంజిల్లాలో తుంగభద్రపై పునర్నిర్మాణకు చర్యలు తీసుకోవాలని ప్రాజెక్టు రైతు సంఘం ఇటీవల రాష్ట్రగవర్నర్ ఖందూభాయ్ దేశాయికి సమర్పించిన మెమోరాండంలో విజ్ఞప్తి చేసినది.

రైతు సంఘం విజ్ఞప్తిని సానుభూతితో పరిశీలించి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని గవర్నర్ హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

కాకతీయ చక్రవర్తులు నిర్మించిన ఈ పథకం శిథిలమై కొన్నివందల సంవత్సరాలుగా పాడుపడి ఉన్నది.

ఈ పథకపు మరమ్మతు 1950 సంవత్సరం పూర్వ హైదరాబాద్ ప్రభుత్వం 8 లక్షల రూపాయల వ్యయంతో అంచనాలు సిద్ధం చేసినది. కాని ఇంతవరకు ఎట్టి చర్యలు తీసుకోలేదు.

కృష్ణాపుష్కరాలలో విద్వత్ సభలు

విజయవాడ, అక్టోబర్ 11

విశ్వహిందూ పరిషత్ రాష్ట్రశాఖ ప్రథమ వార్షికోత్సవాలు ఈ నెల 12 13 తేదీలలోను, 14వ తేదీ నుండి 28వ తేదీవరకు కృష్ణా పుష్కరోత్సవాలు ఇక్కడ జరుగుతాయి.

12వ తేదీ ఉదయం మధ్యాహ్నం పరిషత్ ప్రతినిధులసమావేశము సాయంత్రం పార్వజనిన సభ మర్నాడు ఉదయం 9 గంటలకు పాడు పండిత ప్రబోధకుల సమ్మేళనం మధ్యాహ్నం 2-30 లకు ధర్మశాస్త్రాల ధర్మ సందేహ నిర్వాహకుల సమ్మేళనం సాయంత్రం 5 గంటలకు పార్వజనిన మహాసభ కొనసాగుతాయి.

పార్వజనిన సభలు గాంధీజీ మున్సిపల్ హైస్కూలు ఆవరణలోను మిగిలిన సమ్మేళనములు విజయవాడ పాత జిల్లాలోని శ్రీ లక్ష్మీనారాయణ ఆర్య వైశ్య కళ్యాణ మందిరంలోను జరుగుతాయి.

కృష్ణాపుష్కరోత్సవాల సందర్భంగా ఈ నెల 14వ తేదీనుండి 28వ తేదీ వరకు నిత్యం సాయంత్రం గాంధీజీ మున్సిపల్ హైస్కూలు ఆవరణలో పార్వజనిన కార్యక్రమాలు కొనసాగుతాయి. నిత్యము సాయంత్రం 4గంటల నుండి 6గంటల వరకు జరిగే సభలలో ప్రముఖుల ప్రసంగాలు, సాయంత్రం 6గంటల నుండి 8 గంటలవరకు సంగీత కచేరీలు, రాత్రి 8గంటలనుండి హరికథలు, సాంస్కృతిక కార్యక్రమములు జరుగుతాయి.

ములుగు తాలూకాలో గిరిజనులకు పునరావాస కల్పన

ములుగు అక్టోబర్ 11

వరంగల్ జిల్లాములుగు తాలూకాలో రంగాపూర్ ప్రాంతంలో సుమారు 250 మంది గిరిజనులకు 600 ఎకరముల భూమిని తమ పేర పట్టా జరిపి పునరావాసవసతులు కల్పించి సమిష్టి వ్యవసాయము చేపట్టవలసిందిగా అక్టోబరు 6వ తేదీన ఈ తాలూకా పర్యటన సందర్భముగా జిల్లా కలెక్టర్ శ్రీ టి. వేదాంతం ఇటీవల అధికారులకు ఆదేశాలిచ్చిరి. తహసీలార్ శ్రీ జి. జగన్నాథ రెడ్డి జిల్లా పాలక సంఘేతర శాఖాధికారి సి.వి. కృష్ణారావు చురుకుగా పనిచేస్తున్నారు.

గిరిజనుల సాధారణ అవసరాలను కనుగొని ఇబ్బందుల సత్వర నివారణకై రెవెన్యూ శాఖ అటవీశాఖ సహకారాతిశయ సమితి అధికారులు తీవ్రమైన పనులవలె యనని అధికారులు తరచుగా మారుమూల నున్న ఈ ప్రాంతములను సందర్శించవలయునని ఆయన హితవు చెప్పారు. పటూరు బాగారం సమితి అధ్యక్షులు శ్రీ పూజారిలక్ష్మీనర్సయ్య సమితిలోనితదితర సర్పంచులతో చర్చిస్తూ కరువు నివారణకిందనిధులదల చేయబడిన మొత్తమును నిర్ణీత కాలములో సద్వినియోగపర్చు క్రమములో అధికారులకు తోడ్పడి, వీరి ప్రజానీకానికి జీవనోపాధి కల్పించుటకుపూనుకొనవలయునని చెప్పారు. రహదారి పనులు లేక అగచాట్లకు గురిలగుచున్న అడవి ప్రాంతములోని గ్రామములకు ముఖ్యముగా పలపాక నుండి భూపతిపూర్ వరకు తక్షణమే రోడ్డు నిర్మాణము చేపట్టవలయునని, రోడుకు ఇరువైపలనున్న గ్రామాల ప్రజలు, స్వయంకృషితో తమతమ గ్రామాలనుండి రోడ్డు వరకు అప్రోచ్ రోడ్లు నిర్మించుకొనవలెనని సూచించారు.

"యువజనోత్సవాలు"

పెద్దపల్లికి చక్కెరకోటా హెచ్చింపాలని విజ్ఞప్తి

పెద్దపల్లి, అక్టోబర్ 11

పెద్దపల్లికి ప్రస్తుతం కేటాయిస్తున్న చక్కెర సరిపోవడంలేదు కాబట్టి చక్కెర కోటా పెంచాలని కేంద్రపౌరసరఫరాల మంత్రి, ఈ నియోజకవర్గానికి చెందిన పార్లమెంటు సభ్యుడైన శ్రీ యం. ఆర్. కృష్ణన్ కు స్థానిక యువజన సంఘం విజ్ఞప్తి చేసినది.

ములుగులో కరువు నివారణ కార్యక్రమాలు

ములుగు, అక్టోబరు 11

ములుగు తాలూకాలో అవస్థపడే గురియైన ప్రాంతాలలో జీవనోపాధిని కోల్పోయిన బీదప్రజానీకానికి పని కల్పించుటకుగాను పంచాయతీలు పంచాయతి సమితులు ప్రజోపయోగకరములైన చిన్నచిన్న పనులు మరమ్మత్తు రహదారుల నిర్మాణ కార్యక్రమములు సత్వరమే చేపట్టవలయునని వరంగల్ జిల్లాకలెక్టర్ శ్రీ వేదాంతం ఆదేశాలు ఇచ్చారు. ఈ తాలూకాలో మొత్తము 41 కౌలుడిపోలు ఏర్పాటు చేసి బియ్యము గోధుమలు కొన్నాలు సరఫరా చేసినారు.

ములుగు సమితి అధ్యక్షులు శ్రీ పి. పిచ్చిరెడ్డి బ్లాక్ అభివృద్ధి అధికారి శ్రీ హరాయణ ములుగు ప్రాంతంలో ప్రతిపక్షపత్రికారులు ఇక్కట్లను కలెక్టరుగారికి నివేదించగా ఇక్కడకు తొలగించి ప్రత్యేకించు మార్కెటు రేటు వచ్చునటుగా ప్రయత్నములు జరుగలవని జిల్లాకలెక్టర్ శ్రీ వేదాంతం గారు హామీ ఇచ్చారు.

"జనవాక్యం"

ప్రభుత్వోద్యోగుల సమ్మె

అర్యా,

వ్యాయమైన కోర్కెలను మన్నించనందుకు నిరసన తెలుపవానికై ఒకే ఒక రోజు లాంఛనంగా సమ్మె తెలపడంకు దేశమంతటా పలాది ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం బెదరింపు చేస్తున్నది. ఉద్యోగులనుఉద్యోగులుగానాశ కేవలం కానిసిబ్బందిగా చూస్తున్న ప్రభుత్వాన్ని ప్రజాస్వామిక ప్రభుత్వమని వ్యవహరించడానికి వీలు లేదు. అవినీతి, అసమర్థతకూ అలవాటైనానికి కానివ్వకుండా లహరిగ్రహణ వినిపిస్తున్న ఇంతి పాలాలు, పైత్యే తదితర కేంద్రప్రభుత్వ సిబ్బందిని ఇలా ఒక్కతలం పోటుతో బెదరగొట్టేయడం న్యాయంకాదు. పైగా సిబ్బంది కోర్కెలను న్యాయవేత్త విచారణకు పరిష్కర్తల్వాన్నికి నివేదించమనికోరితే ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతున్నది? ప్రభుత్వానికి తన పెత్తరి సముచితమైనది కాదని తెలుసు. పైగా అవసరాలకు పరిపడె వేతనమివ్వాలన్న కోర్కె న్యాయమైనదనికూడా కేంద్రమంత్రి చవాన్ అంగీకరించారు. అందుకే ఎటూ తోచక నిర్బంధ దమన చర్యలకు తలపడుతున్నారు.

ప్రభుత్వం ఇంత బాహాటంగా తప్పుదారి తొక్కుతూఉంటే ప్రజలు, రాజకీయ పార్టీలు చూస్తూ మౌనంగా ఉండడ న్యాయంకాదు

అయితే ఉద్యోగులలోనే ఐక్యత అక్కడక్కడా లోపించడం. ధైర్యం చాలకపోవడం. అడుగడుగునా రాజీపడి లొంగుబాటుతో వర్తుకొనిపోయేగుణం ఉండడంవల్ల ప్రభుత్వం ఈ అదను చూచుకొని మరింత మొండిగా వ్యవహరిస్తున్నది.

సమ్మెలో పాలొని త్యాగాలుచేసి కష్టనష్టాలకు ఓర్చి పాల్గొంటున్న పౌరన్యాయమే లాభాలను అనుభవించడానికి మాత్రం మిగతాజనం అందరికంటే ముందు తయారవుతారు పోరాటంలో పర్యవసానికి, అధికారుల కొమ్ముకాసే ఈ జనాన్ని మానవులుగా పరిగణించడం కూడా తప్పే. ఇటీవల జరిగిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెలో ఉత్తరదిశలో తంతి తపాలా శాఖ వారు, రైల్వేవారు ఇతర విభాగాలవారు వారు నిరసన అందరూ ఐక్యంగా పాల్గొన్నారు. ప్రజాలు సైతం బలిఇచ్చారు. కాని మన ప్రాంతంలో రైల్వే కాయపల పుణ్యమా అని రైల్వే సిబ్బంది మాత్రం అధికారుల అడుగులకుమడుగులొత్తడమే మేలని కూర్చోవడం అత్యంత లజ్జాకరం.

ఉద్యోగులలో ఐక్యత ఉంటేనే సమస్యలుకూడా సఫల మవుతాయి. ప్రభుత్వం తొలుత ఎంత తలబిరుసుతనం చూపినా చివరకు లొంగితీరాక తప్పదు. కాబట్టి ఈ సమ్మె పరిణామాలు మరిగుణపాఠాలు నేర్చుకొని ఐక్యతను పెంపొందించుకొనుటకు ప్రయత్నించాలని ప్రభుత్వోద్యోగులకు మనవిస్తున్నాను.

నర్సారెడ్డి

ఆదిలాబాద్

* * *

నగరంలో వీధులకు క్రమ సంఖ్యలు

అర్యా,

సికింద్రాబాద్‌లో వీధులకు రకరకాల పేర్లుకలవు కొన్ని చలామణిలో ఉన్నవి మరికొన్ని ఎవరికీ జ్ఞాపకం ఉండవు. అయితే పెక్కు వీధులకు గల్లీలకు పేర్లు లేవు. అందువల్ల చిరునామాలు పేర్కొనడంలోను ఉత్తరప్రత్యుత్తరాలవిషయంలో అడ్డములు ఇవ్వడంలో చాలా గందరగోళం జరుగుతున్నది కాబట్టి హైదరాబాదులో కనినవిధంగా సికింద్రాబాద్‌లోకూడా వీధులకు క్రమసంఖ్యలు గల పోర్టులు పెట్టాలని మునిసిపాలిటీ కార్పొరేషన్ వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

యస

వాడవాడలా గాంధీ జయంతి ఉత్సవాలు

హైదరాబాద్ అక్టోబర్ 11

గాంధీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 8వ తేదీన గోల్కొండ ప్రాంతంలోని లంగర్ హౌస్‌వద్ద పురపాలక సంఘం ఆధ్వర్యానఉత్సవకార్యక్రమాలు కొనసాగాయి. గుడి నెల వాసులకు రాష్ట్రపరిశ్రమలమంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి బహుమతి ప్రదానంచేసి పిల్లలకు పాలు బహూకరించారు. తర్వాత ఆయన ప్రసంగిస్తూసమాజంలో అస్పృశ్యత తొలగించడానికి ఇతోధిక కృషి కొనసాగించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. పారిశుధ్యం విషయంలో తగినంత శ్రద్ధ చూపవలసిందని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులలో గోల్కొండ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ జి. కృష్ణారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ పి. హెచ్. శివయ్య, అకుల వెంటయ్య, మోహన్ సింగ్ హాకింఫాజిల్ ప్రభృతులు కలరు.

నల్లకుంట

నల్లకుంటలోని జవాహర్ కమ్యూనిటీ హాలులో ఈనెల 7న జరిగిన ఉత్సవ సభకు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ ఎన్. ఎల్లయ్య అధ్యక్షత వహించారు. శాసన సభ్యుడు శ్రీ టి. అంజయ్య బీదలకు వస్త్రదానం చేసారు.

గాంధీ జయంతివాడు జరిగిన వివిధ పోటీలలో గెలుపొందినవారికి ఆయన బహుమతులను అందచేసారు. మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ పి. స్వామి లేబర్ పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ యస్. విద్యాసాగర్, పోమలి గంగప్రభృతులు ఉత్సవప్రాముఖ్యాన్ని వివరిస్తూ ప్రసంగించారు.

అంతకుముందు నవయువక సంఘ కార్యదర్శి శ్రీ పి. జాలయ్య ముఖ్య అతిథులకు వందనాలు స్వాగతం చెప్పి వారినిపుష్పమాలాలంకృతులను చేసారు. శ్రీ పి. గండయ్య వందన సమర్పణ చేసారు.

దయానగర్

దయానగర్ లోని లాల్ బహాదుర్ శాస్త్రి యువజన సంఘం అధ్వర్యాన ఈ నెల 6న జరిగిన గాంధీ శతజయంతి ఉత్సవసభకు శ్రీ అంజయ్య అధ్యక్షత వహించారు సభలో శ్రీయుతులు విహారుమంతరావు, ఎల్లయ్య, శంకరరావు వి. పోమలింగం, కె. ఎల్. లింగమయ్య ఉపన్యసించారు. గుడిసెలను శుభ్రంగా ఉంచిన గుడిసెల వాసులకు సభాధ్యక్షులు బహుమతులను అందచేసారు. శ్రీ ఎ. వి. మొగులయ్య వందనసమర్పణ చేసారు.

భూలోకపురం

భూలోకపురంలోని శాంతిభారత సేవాసమాజం అధ్వర్యాన జరిగినఉత్సవ సభకు శాసన సభ్యుడు శ్రీటి అంజయ్య అధ్యక్షత వహించారు సభలో రాష్ట్ర మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ శ్రీయుతులు ఎ. శంకర్రావు ఎన్. పల్లయ్య పి. స్వామి, పి. బి. రామస్వామి విహారుమంతరావు వి. పోమలింగం కె. ఎల్. లింగమయ్య, ప్రసంగించారు. ఇళ్ళను శుభ్రంగా ఉంచిన గుడిసెల వాసులకు సభాధ్యక్షులు బహుమతులను అందచేసారు. శ్రీ ఎ. వి. మొగులయ్య వందనసమర్పణ చేసారు.

సంగంమురికివాడ

సంగంమురికివాడలో ఈ నెల 8న జరిగిన గాంధీ శతజయంతి ఉత్సవసభలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు మురికి గూడెలోని గుడిసెలను శుభ్రంగా ఉంచిన గుడిసెల వాసులకు బహుమతులను అందచేస్తూ గాంధీ జీవిత విశేషాలను ఆయన దేశానికి ప్రజలకు చేసిన సేవలను వివరించారు. సభకు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీరాజలింగయ్య అధ్యక్షత వహించారు. మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ ఎ. రంగయ్యకూడ ఉపన్యసించారు.

లాల్ బహాదుర్ స్మారక గ్రంథాలయం

సాగర్ లోని లాల్ బహాదుర్ శాస్త్రి స్మారక గ్రంథాలయంలో ఈనెల 2న మహాత్మాగాంధీ లాల్ బహాదుర్ శాస్త్రి గార్ల జయంతి ఉత్సవాలు [illegible] ఈ సందర్భంలో సర్వాలెట్ [illegible] గౌ. మెజిస్ట్రేట్ డాక్టర్ బి. సి. దీక్షిత్ అధ్యక్షత వహించారు, గాంధీ జయంతి సందర్భంగా జరిగిన వక్తృత్వ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందచేసారు. పిల్లలకు మిఠాయిని పంచిపెట్టారు.

ఖైరతాబాదు

ఖైరతాబాదు చింతల్ బస్తీలోని బాపూజీ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఈ నెల 2న జరిగిన గాంధీ జయంతి ఉత్సవసభకు శ్రీ కె. శ్రీరామ్ అధ్యక్షత వహించారు.

విజయవాడ

విజయవాడ నాగార్జున కళాకేంద్రం అధ్వర్యంలో గాంధీజీ శతజయంత్యుత్సవములు ఈ నెల 2వ తేదీన గవర్నరుపేట కార్యాలయ లోగిలిలో జరిగినవి.

సభకు కళాకేంద్రం అధ్యక్షులు శ్రీ దుల్లా కృష్ణ మోహన్‌రావు అధ్యక్షత వహించారు.

గాంధీజీ నిర్వచించి, ఇచ్చిపోయిన సూత్రాలు సామరస్యం అస్పృశ్యత నివారణ మద్యపాన నిషేధం ఖద్దరు ప్రచారం గ్రామ పారిశుద్ధ్య పరిశ్రమలాభివృద్ధి విద్య మహిళాఉద్ధరణ మున్నగు గాంధీజీ నిర్మాణ కార్యక్రమములను తమ సహకారం ఇవ్వ నిర్ణయించారు.

సర్వశ్రీ యస్. యస్. ఆర్. అంజనేయులు కానుకొలను రామమూర్తి, యమ్. వి. నరసింహమూర్తి, పోలూరి రామారావు వి. వి. నరసింహారావు, యమ్. శేషేశ్వరరావు. డాక్టర్ పింగళి సోమశేఖర్ ప్రభృతులు ఉపన్యసించగా గాంధీ అశయాల ఔన్నత్యము, వాటి ఆచరణకు సూచనలతో సహకార ములను వివరించిరి తదుపరి సాంస్కృతిక కార్యక్రమంలో శ్రీ పోలూరిరామారావు గాంధీజీపై పద్యపఠనంగావించిరి.

కార్యదర్శి శ్రీ సింగుపురపు జవహర్ లాల్ వందనసమర్పణతో గాంధీజీ శతజయంత్యుత్సవ సభాకార్యక్రమము ముగిసినది.

అంగడిచిట్టంపల్లి

గాంధీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా అంగడిచిట్టంపల్లి గ్రామ విద్యాభివృద్ధి సంఘ అధ్యక్షుడు తదితర సభ్యులు గ్రామంలోని యువకులు సుమారు వందమంది ఈనెల 2న గ్రామంలో ఆర్. టి. సి బస్సులు నడిచే రోడ్డు వరకు శ్రమదానంచేసి అడరోడ్డును నిర్మించారు. గ్రామస్థులు కొనసాగించిన శ్రమదానంలో స్థానిక పాఠశాల విద్యార్థులు 75 మంది పాల్గొన్నారు. శ్రమదానంలో పాల్గొన్నవారు కార్యక్రమం పూర్తిఅయిన తర్వాత కొత్తరోడ్డు దాపులలో సమావేశమై గాంధీజీకి శ్రద్ధాంజలి సమర్పించారు.

జనగామ

జనగామ పురప్రముఖులు ఇటీవల సమావేశమై సర్వత్రా తదనంతరగాంధీ శతజయంతి ఉత్సవాలు జరపడానికి పట్టణంలోని అన్ని వీధులలోను వివిధ కార్యక్రమాలు నిర్వహించడానికి ముందికివాడల వాసులకు కానలసిన సౌకర్యాలు కల్పించడానికి అస్పృశ్యత నివారణకు ఎడతెగని విద్యా ప్రచారానికి కృషి చేయడానికి నిశ్చయించారు. ఉత్సవ కార్యక్రమాల నిర్వహణకు ఈ ప్రదేశవాసులతో సభ్యాహక సంఘం బర్నాచెనది అధ్యక్షులు ఉపాధ్యక్షులు శ్రీయుతులు గోళా రామలింగం జనుల వెంటయ్య చందా యాదగిరి పి. రాజయ్య ఐ మోహన్ రెడ్డి రంగయ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పి సోమయ్య కార్యదర్శి శ్రీ పి సాగర్, కోశాధికారి శ్రీ డి. లక్ష్మీనరసింహరాజు మరి పదుగురు సభ్యులుగా ఎన్నికైనారు.

అలంపూర్

అలంపూర్ పీపుల్స్ క్లబ్‌లో జరిగిన గాంధీ శతజయంతి ఉత్సవ కార్యక్రమాలకు బ్యూ కార్యదర్శి శ్రీ ఆర్. సి. గురుమూర్తి ప్రారంభించారు.

గాంధీజీ చిత్రపటాన్ని పుష్పమాలలతో అలంకరించారు. కిబ్బు సుడి తహసీల్ కార్యాలయం ప్రమీనంలోని గాంధీ విగ్రహం వరకు కొనసాగిన ఊరేగింపులో బాలబాలికలు [illegible] సభ్యులు పాల్గొన్నారు. సాయంత్రం [illegible] తహసీల్దార్ శ్రీ కిషన్ రావు అధ్యక్షత వహించారు. శాసన సభ్యుడు శ్రీ ఎన్. కేశవులు ప్రసంగించారు అనంతరం పిల్లలకు మిఠాయి బహుమతులు పంచిపెట్టారు.

కోడంగల్

ఈనెల 2వ తేదీ సాయంత్రం స్థానిక ప్రాథమికశాలల ఆవరణలో జరిగిన గాంధీ శతజయంతి ఉత్సవసభకు పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ కె. శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రముఖులు ఉపన్యసించిన అనంతరం బాలప్రాంతంలో గాంధీశతజయంతి ఉత్సవాలు నిర్వహించడానికి సమితి అధ్యక్షుడు శ్రీ కె. శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన అధికారులుఅనధికారులతోకూడిన ఉత్సవసంఘం ఏర్పాటైనది ఉత్సవసంఘ కార్యదర్శులుగా శ్రీయుతులు కె బసవనప్ప, యం. సంజీవప్రభాకర్ రెడ్డి నియమితులైనారు శ్రీ బసవనప్ప వందన సమర్పణ చేసారు

సోనాలగ్రామంలో గాంధీసమాజ గ్రంథాలయం స్థాపన

ఆదిలాబాదు జిల్లా బోథ్ పంచాయతీ సమితిలోని సోనాల గ్రామంలో ఏర్పాటైన గాంధీ సమాజ గ్రంథాలయానికి సమితి అధ్యక్షుడు శ్రీ లక్ష్మణరావు మార్య ఈనెల 7న ప్రారంభోత్సవం చేసారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులలో బోథ్ సమితి బి. డి. ఓ. ఎయం. శ్రీనివాస్ బిదన్, బోథ్ తహసీల్దార్ రఘువీరరావు. బోథ్ భూమి సంస్కారశాఖ అధ్యక్షుడు శ్రీ శంకరరావు బోథ్ గిరిజన ప్రచారమండలికి చెందిన శ్రీ గుణ్ జేరావు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ కె. నారాయణరెడ్డి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ అకౌంట్స్ ప్రెసిడెంటు శ్రీ పి. రాజ్ రెడ్డి, బోథ్ సమితి అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ రావు బోథ్ సర్పంచ్ శ్రీ అంబారావు కలరు. అనంతరం గ్రామంలో జరిగిన ఉత్సవ సభకు సోనాల సర్పంచ్ శ్రీ లక్ష్మన్న అధ్యక్షత వహించారు. శ్రీ డి. నారాయణ మాస్టారు వందనసమర్పణ చేసారు. బోథ్ సమితిలోని ఇచోడ విసిగ్రామాలలో గూడా గాంధీ జయంతి ఉత్సవ కార్యక్రమాలు జరిగాయి.

కరీంనగర్ జిల్లా అయిలాపూర్ గ్రామంలోని జిల్లాపరిషత్ హైస్కూలులోను నల్గొండ జిల్లా నర్సంపేటలోని మెదక్ జిల్లా జోగిపేటలోను గాంధీ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.

బాదేపల్లి స్కూలుకు ఆటల మైదానం

ఆదిలాబాద్ అక్టోబర్ 11

బాదేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆటల మైదాన నిర్మాణానికి వేలం చదునుచేయడానికి శాసన సభ్యుడు శ్రీ టి. లక్ష్మీనరసింహారెడ్డి 15 వందల రూపాయలు విరాళం ఇచ్చారు.

నిజామాబాద్ మునిసిపల్ సభ్యుడుగా నారాయణరెడ్డి ఎన్నిక

హైదరాబాద్, అక్టోబర్ 11 (పి.యస్.ఎస్)

నిజామాబాద్ మునిసిపాలిటీ ఐదవ వార్డు ఉపఎన్నికలో శ్రీ నల్లా నారాయణరెడ్డి గెలుపొందారు.

నల్లగొండ జిల్లా వైద్యుల సంఘం

నల్లగొండ అక్టోబర్ 11 పత్రికాప్రతినిధి

నల్లగొండ జిల్లా వైద్యుల సంఘ సర్వసభ్య సమావేశం ఎన్నికలు ఇటీవల ఇక్కడ ప్రభుత్వ ఆస్పత్రి మూసీ రీసెర్చ్ డాక్టర్ శ్రీ వై. వీరభద్రరావు అధ్యక్షతన జరిగినది దిగువన పేర్కొన్న వారు మూడవ సంవత్సరానికి కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు:

